# అభివృద్ధిని చూసి గెలిపించండి

- కాంగ్రెసోళ్ల చౌకబారు మాటలు నమ్మొద్దు
- సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే..
- రూ.100కోట్లతో పట్టణంలో డ్రైనేజీలు నిర్మిస్తా
- జాబ్ మేళాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర
- భూపాలపల్లి మున్సిపాలిటీ, రేగొండ మండలాల్లో ప్రచారం


కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ/ రేగొండ, నవంబర్ 1 : భూపాలపల్లి నియోజకవర్గంలో ఐదేండ్లలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. గురువారం ఆయన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 18,19 వార్డుల్లోని ఎల్‌బీ నగర్, రెడ్డికాలనీ, రేగొండ మండలకేంద్రంతో పాటు ఆర్‌జి తండా, జూబ్లీనగర్, నారాయణపురం, తిరుమలగిరి, దమ్మన్నపేట, రాయపల్లె గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. భూపాలపల్లి పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి, ఓటు అడుగుతున్నా.. అంతేకానీ మాయ మాటలు చెప్పికాదన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని, భూపాలపల్లి ఏరియాలో 9 మంది డిస్మిస్ కార్మికులకు తిరి ఉద్యోగాలు కల్పించామన్నారు. కేటీకే ఓసీ–3 లో అనుకోని సంఘటనలో కార్మికుడు డిస్మిస్ అయితే కొన్ని నెలల వ్యవదిలోనే తిరిగి ఉద్యోగం ఇప్పించానన్నారు. దేవుని మీద ఉన్న భక్తితో తాము వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తే డబ్బులు తీసుకున్నారని కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయం చేస్తున్నారని, 'వేంకటేశ్వరుడి మీద ప్రమాణం చేస్తున్నా.. గుడిని ఎవరి సహకారంతో కట్టలేదు, నేను వేంకటేశ్వర స్వామి భక్తున్ని, ఆయనపై ఉన్న భక్తితోనే గుడి నిర్మాణం చేశా' అని అన్నారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు సహాయ సహకారాలు చేశానన్నారు. పట్టణంలో పడిన భారీ వర్షపు నీరు బయటకు పోవడానికి రూ. 100 కోట్లతో డ్రైనేజీలు నిర్మిస్తానని, నియోజకవర్గానికి మరో రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తీసుకొస్తానన్నారు. జిల్లాకు పెద్దపెద్ద కంపెనీలు తీసుకొచ్చి మెగాజాబ్ మేళాలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గెలిచిన వెంటనే బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించి, పట్టణాన్ని అత్యంత సుందరంగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కే గ్యారంటీ లేదని, అలాంటి పార్టీ ప్రజలకు ఏం గ్యారంటీ ఇసుందన్నారు. ఆచరణకు సాధ్యంకాని హామీలతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చినా ఆ ప్రభుత్వం కూలిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు అంటూ చెప్తున్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ఇక్కడ ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు ఓట్ల కోసం వస్తే ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కీలక నేతలు దుగ్యాల కిషన్‌రావు, దినేశ్, మహేశ్, ఆకాశ్, చిరంజీవి, నితీశ్, జయంత్‌తో పాటు పలువురు నాయకులు వార్డు ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, 18వ వార్డు కౌన్సిలర్ శిరీషా దేవేందర్ రెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, ప్రవీణ్, ఇర్ఫాన్, బీబీ చారి, 18,19వార్డుల అధ్యక్షులు ఒజ్జ గట్టయ్య, కౌటం దేవ, లక్ష్మారెడ్డి, వెంకన్న, టీబీజీకేఎస్ నాయకుల సదానందం, యూత్ నాయకులు, రేగొండ పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, రైతుబంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఇంగే మహేందర్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేశ్ గౌడ్, రేగొండ మండల ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర అభిలాష్ రెడ్డి, సుజిత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి, సర్పంచులు కట్ల రాణి, నడిపెల్లి శ్రీనివాసరావు, నారాయణరెడ్డి నాయకులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన కేశవాపూర్ గ్రామ గొల్లకురుమ సంఘం సభ్యులు, పాపయ్యపల్లి గ్రామ బంజారా యూత్‌తో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

# సంక్షేమంలో సముచిత న్యాయం

- ములుగులో నాగజ్యోతి గెలుపు ఖాయం
- కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి
- బీఆర్ఎస్‌లో పలువురికి చేరిక

ములుగురూరల్, నవంబర్ 2 : ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కుల, మత, వర్గ బేధాలు లేకుండా అందరికీ సముచిత న్యాయం కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామ గొల్లకురుమ సంఘం సభ్యులు, పాపయ్యపల్లి గ్రామ బంజారా యూత్ సభ్యులు బీఆర్ఎస్‌కు పూర్తి మద్దతు తెలిపి పార్టీలో చేరారు. ఈ మేరకు పోచంపల్లి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం కేసీఆర్ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ములుగు జిల్లాను సైతం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం సాధించనున్నదని తెలిపారు. ఆడబిడ్డ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను నమ్మవద్దని, వారికి ఓటు వేస్తే మరోసారి మోసపోవడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమదేవీ అశోక్, ఎంపీపీ బూర రజితా సమ్మయ్య, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ధన్వాడ సర్పంచ్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంథని అభ్యర్థి పుట్ట మధూకర్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

# బీఆర్ఎస్‌లో ధన్వాడ సర్పంచ్ చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధూకర్**

కాటారం, నవంబర్ 2: కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేశ్ గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోబర్ల వెంకటరమణ ఇటీవల కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పార్టీకి చెందిన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేశ్ హస్తాన్ని వీడి కారెక్కారు. శ్రీధర్‌బాబుకు సొంత గ్రామమైన ధన్వాడతో పాటు కాటారం మండలానికి కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీని వీడుతుండటంతో బలం రోజు రోజుకు తగ్గి పోతుంది. పార్టీలో సరైన గుర్తింపు లేక పోవడం.. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్‌లో ఏళ్ల తరబడి పని చేసిన సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆ పార్టీని వీడుతుండటంతో నియోజకవర్గంలో ఆ పార్టీ బలహీన పడుతున్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్, నాయకులు భూపెల్లి రాజు, దొంబర్ల రమణ, జంగిలి రమేశ్, వీరగోని కిరణ్‌గౌడ్, కుమ్మరి అశోక్, కిరణ్ గౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- కరెంటు కోతలు, స్కాంలు, భూకబ్జాలకు కేరాఫ్ హస్తం పార్టీ
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి


శంకరాజుపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు

ఏటూరునాగారం, నవంబర్ 2 : 60 సంవత్సరాలుగా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు ఒక బీఆర్ఎస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్ అంటే కరెంటు కోత, స్కాంలు, భూ కబ్జాలు, గూండాయిజం, అరాచకాలు అన్నారు. అలాంటి పార్టీ నుంచి వచ్చిన నేతలకు ఓట్లు అడిగే హక్కులేదన్నారు. మండలంలోని రొయ్యూరు, శంకరాజుపల్లి, ముల్లకట్ట, అల్లంవారిఘనపూర్, చెల్పాక, బానాజీ బంధం, దొడ్ల కొత్తూరు, షాపల్లి, రామన్నగూడెం, రాంనగర్ గ్రామాల్లో నాగజ్యోతి గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. మహిళలు బతుకమ్మ, మంగళహారతిలతో స్వాగతించారు. ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ కోసం చావు అంచుల వరకు వెళ్లింది కేసీఆర్ మాత్రమేనన్నారు. ఇప్పుడున్న పగటి వేషగాళ్లతో అయ్యేది ఏమీ లేదన్నారు. గతంలో ఎన్నోసార్లు అభివృద్ధికి పాటు పడని వారికి అవకాశం ఇచ్చారని, ఈసారి తనకు ఓటు వేసి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు. సుధీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ పోడు భూములకు పట్టాలు ఇవ్వలేక పోయిందని, తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా రైతు బంధు కూడా అమలు చేస్తున్నదన్నారు. గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూములను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే సర్వే చేసిందన్నారు. గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇస్తామని కాంగ్రెస్, బీజేపీ ఎన్నడూ అనలేదన్నారు. రాష్ట్ర ప్రజలను ఆదుకున్నది.. సాదుకున్నది కేసీఆర్ మాత్రమే నన్నారు. ఏటూరునాగారంలో వంద పడకల వైద్యశాలను నిర్మించుకున్నామని, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. కల్యాణలక్ష్మి అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. ఆడ పిల్లలు అంటే గుది బండలా ఉండేదన్నారు. కేవలం కల్యాణలక్ష్మితోనే అన్ని కొట్టుకుపోయాయన్నారు. వైద్యం గ్రామాల్లో పూర్తిగా అందుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చి కుటుంబంలో వారి గౌరవ విలువలను పెంచడం జరిగిందన్నారు. మీ బిడ్డగా ఇండ్లు లేని వారంతా ఇండ్లు నిర్మించుకున్న తర్వాతనే తాను ఇల్లు కట్టుకుంటానన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం వస్తాయన్నారు. గ్రామాల్లో రోడ్లు వేసుకున్నామన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలు ప్రతి గడపకు చేరాయని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా అమలు చేస్తుందన్నారు. ఇండ్లు లేని వారికి గృహలక్ష్మి పథకం కింద అందజేస్తున్నదన్నారు. ప్రచారంలో రోడ్లు భవనాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, ఎంపీటీసీలు కోట నర్సింహులు, జాడి లక్ష్మీ నారాయణ, సర్పంచులు జిట్ట సమత, శకుంతల, నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, కూనూరు మహేశ్, తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, కోనేరు నగేశ్, వలీబాబా, తాడూరి రఘు, కర్ర రవీందర్, జాడి భోజారావు, కావిరి అర్జున్, కుర్మ శ్రీనివాస్, జిట్ట ఈశ్వర్, ఆత్కూరి రాంబాబు, బోడ శంకర్, బెడిక రమేశ్, బాస పుల్లయ్య, సర్పంచులు ఈసం రామ్మూర్తి, దొడ్డ కృష్ణ, మాదిరి రామయ్య, పల్ల రఘు, జాడి లక్ష్మణ్‌స్వామి, పరికి వేణు, మాదిరి రాంబాబు, చంద్రమొగిళి, ఇట్టం నాగరాజు, ఎగ్గడి కోటయ్య, జయకృష్ణ, గారె రమేశ్, గారె ఆనంద్ పాల్గొన్నారు.